

ముమ్మిడివరం నుంచి పోటీకి సిద్ధం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అవకాశం ఇస్తే రానున్న ఎన్నికలలో ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ముమ్మిడివరం ఎఎంసి.చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ చెప్పారు. పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో ఆయన గురువారం సిఎం వైఎస్.జగన్ పుట్టినరోజులో మాట్లాడుతూ సి.ఎం. జగన్మోహన్ రెడ్డి కొత్తవారికి అవకాశం కల్పిస్తున్నారని, తనకు పార్టీ అవకాశం ఇస్తే పోటీకి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఎంపిపి రాయుడు సునీత, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, ఇంజరం సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, కాలా సూరిబాబు, రెడ్డి సతీష్, మట్టపర్తి లోవరాజు, దున్నా శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎంపీ సీట్లకు కొత్త ముఖాలే..?


- మూడు పార్టీల్లోనూ అదే పరిస్థితి
- ఎంఎల్ఎ సీట్లపై సిట్టింగ్‌ల కన్ను

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వచ్చే సార్వత్రిక ఎన్నికలు మంచి రసవత్తరంగా జరగనున్నాయి. నువ్వా నేనా అన్నట్లుగా ప్రత్యర్థులు తలపడనున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధాన రాజకీయ పార్టీలు బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు కసరత్తులు ముమ్మరం చేశాయి. స్థానిక సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా సన్నద్ధం చేస్తున్నాయి. బలాబలాలు బేరీజు వేస్తూ ఆచితూచి నియామకం చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పార్లమెంటు నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక విషయంలో తలమునకలయ్యాయి. అయితే ఈసారి అన్ని పార్టీల నుంచి ఎంపి అభ్యర్థులు కొత్త ముఖాలే కనిపించనున్నాయి. 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి గెలుపొందిన కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం నుంచి వంగా గీత, చింతా అనురాధ, మార్గాని భరత్ రామ్ విజయం సాధించారు. వీరిలో వంగా గీత మినహా మిగిలిన ఇద్దరూ రాజకీయాలకు కూడా కొత్తే. కానీ ఇప్పుడు మిగిలిన ఇద్దరూ ఐదేళ్లకే పార్లమెంట్ నుంచి అసెంబ్లీ వైపు పయనిస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఆయా పార్టీల నుంచి పోటీ చేసి అభ్యర్థులు కొత్త వారే వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా అధికారంలో ఉన్న వైసిపి మూడు సీట్లలోనూ సిట్టింగులను మార్చాలని ప్రయత్నిస్తోంది. రాజమహేంద్రవరం అర్బన్ సీటుపై ఎంపీ మార్గాని భరత్ కన్నుపడింది. అందుకు తగ్గట్టుగా ఆయన కొంతకాలంగా అక్కడ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. నియోజకవర్గంలో చురుగ్గా తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో సిటీ నియోజకవర్గం నుంచి పోటీకి దిగడం దాదాపుగా ఖాయం అయిపోయింది. పిఠాపురం నియోజకవర్గానికి కాకినాడ ఎంపీ పేరు ఖరారైనట్టు ప్రచారం జరుగుతోంది. గతంలో ఆమె పిఆర్‌పి నుంచి ఇక్కడ ప్రాతినిధ్యం వహించడం కలిసి వస్తోంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేసినా ఆమె తగిన అభ్యర్థి అవుతారనే అంచనాలో వైసిపి అధిష్టానం ఉన్నట్లు సమాచారం. మరోవైపు అమలాపురం ఎంపీ అనురాధ పి.గన్నవరం గానీ లేదా అమలాపురం నుంచి పోటీలో ఉంటారని సమాచారం. ఇప్పటికే అందుకు తగ్గట్టుగా ఆమె ప్రయత్నాలు ప్రారంభించారు. నియోజకవర్గంలోని ఎంఎల్‌ఎల అందరితోనూ ఉన్న విభేధాల రీత్యా ఎంపీ సీటుకి బదులుగా ఎంఎల్ఎ సీటు మారుతున్నట్టు వైసిపి వర్గాలు చెబుతున్నాయి.

2019లో టిడిపి తరుపున పోటీ చేసిన ముగ్గురిలో ఇద్దరు నేతలు ఈసారి ఆ పార్టీ నుంచి పోటీ చేసే అవకాశం కనిపించడం లేదు. కాకినాడ నుంచి పోటీ చేసిన పారి శ్రామికవేత్త చల మలశెట్టి సునీల్ ఆ పార్టీకే దూరమయ్యారు. టిడిపిని వీడి వైసిపిలో చేరారు. మరోసారి కాకినాడ నుంచి వైసిపి తరుపున పోటీలో ఉంటారనే ఊహా గానాలున్నాయి. వరుసగా మూడు పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్టీల తరుపున పోటీ చేసి ఓడిన ఆయన నాలుగోసారి పాత పార్టీ తరుపున పోటీలో ఉంటారా.. వైసిపి నుంచి బరిలో దిగుతారా అనేది ఇంకా తేలలేదు. అధికారికంగా ఖరారు కానప్పటికీ వంగా గీత స్థానంలో కాకినాడ ఎంపి సీటు సునీ ల్‌కు దక్కే అవకాశం ఉందనే వార్త కూడా వినిపిస్తోంది. టిడిపి తరుపున రాజమహేంద్రవరం బరిలో నిలిచిన మాగంటి రూపాదేవి రాజకీయాలకు దూరమయ్యారు. హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. ఓటమి నాటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో మళ్లీ అడుగు పెట్టలేదు. వ్యాపార, సామాజిక వ్యవహారాలకే ఆమె పరిమితమయ్యారు. అమలాపురం టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన గంటి హరీష్ మాధుర్ మాత్రం నియోజకవర్గంలో క్రియాశీలకంగా ఉన్నారు. ఈసారి కూడా ఆయన ఎంపీ సీటు ఆశిస్తున్నారు. కానీ అధిష్టానం భిన్నంగా ఆలోచిస్తున్నట్టు సమాచారం. ఆయనకు అసెంబ్లీ సీటు కేటాయించి పి.గన్నవరం బరిలో దింపే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే టిడిపి కూడా మూడు చోట్లా కొత్త నేతలను రంగంలో దింపాల్సి ఉంటుంది. జనసేన తరపున బరిలో నిలిచిన ముగ్గురు నేతలు సైతం భిన్నదారులు ఎంచుకున్నారు. కాకినాడ నుంచి పోటీ చేసిన జ్యోతుల వెంకటేశ్వరరావు ప్రస్తుతం ఆ పార్టీకి దూరంగా ఉన్నారు. టిడిపి పొత్తులో జనసేనకు కాకినాడ సీటు కేటాయించినా జ్యోతులకు దక్కే అవకాశం దాదాపుగా లేదు. రాజమహేంద్రవరం ఎంపీగా బరిలో నిలిచిన ఆకుల సత్యన్నారాయణ ప్రస్తుతం రాజకీయంగా క్రియాశీలకంగా కనిపించడం లేదు. జనసేనను వీడి వైసిపి తీర్థం పుచ్చుకున్నా ఆయన తర్వాత సైలెంట్ అయిపోయారు. అమలాపురం ఎంపిగా పోటీ చేసి ఓడిన డిఎంఆర్.శేఖర్ ఈసారి అమలాపురం ఎంఎల్ఎ సీటు కోసం ఆశాభావంతో ఉన్నారు. దీంతో జనసేన కూడా తనకు దక్కే ఎంపి సీట్లలో కొత్త నేతలను ఎంపిక చేయాల్సి ఉంటుంది.



కొత్త ముఖాలేనా..!

ఇప్పటికే టిడిపి తరుపున కాకినాడకు సానా సతీష్ బాబు, అమలాపురం ఎంపి సీటు కోసం మాజీ ఎంపీ హర్షకుమార్, రాజమహేంద్రవరం ఎంపీ సీటు కోసం శిష్టా లోహిత్ వంటి నేతలు క్యూలో ఉన్నారు. వైసిపి ఎంపిలుగా కాకినాడ నుంచి సునీల్, లేదా ముద్రగడ పద్మనాభం పేరు పరిశీలించే అవకాశం కనిపిస్తోంది. మాజీ మంత్రి కన్నబాబు పేరుని ఒక కీలక నేత ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. కానీ ఆయనకు అవకాశం తక్కువగానే ఉంటుంది. రాజమహేంద్రవరం పార్లమెంటు స్థానం నుంచి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ గానీ, మరో బిసి నేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్ గానీ పోటీ చేస్తారనే అభిప్రాయలు వ్యక్తం అవుతున్నాయి. అమలాపురం నుంచి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఒకరు ఆశాభావంతో ఉన్నారు. మొత్తంగా ఎక్కడ ఏ పార్టీ పోటీ చేసినా ఈసారి ఎంపి సీట్లకై పోటీలో ఉండే నేతలంతా దాదాపుగా కొత్త మొఖాలే ఉండేలా కనిపిస్తోంది.

ఓటు హక్కుపై ముగ్గులతో చైతన్యం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ సిటీ నియోజకవర్గ ఇఆర్ఒ, కమిషనర్ నాగనరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక ఆనందభారతి గ్రౌండ్స్‌లో ఓటరు చైతన్యంపై మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగవల్లులతో మహిళలు ఓటు విలువను తెలియజెప్పారు. అందమైన రంగురంగుల ముగ్గులను వేసి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఇళ్ల ముందువేసే ఆకర్షణీయమైన ముగ్గులకే పరిమితం కాక సమాజంలో చైతన్యాన్ని కలిగించేలా ఓటు వేయాల్సిన అవసరాన్ని, ఆవశ్యకతను ముగ్గుల ద్వారా తెలియజెప్పి మహిళలు అందరినీ ఆకట్టుకున్నారు. 180 మందికి పైగా పోటీల్లో పాల్గొని ఓటు గురించి తమ ఆలోచనలకు పదును పెట్టి చక్కని రంగవల్లులు వేశారు. ఈ పోటీలను జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా, ఇన్‌ఛార్జి డిఆర్ఒ శ్రీరమణి, మెప్మా పీడీ ప్రియంవద ముగ్గులను పరిశీలించారు. న్యాయనిర్ణేతల సమక్షంలో ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి పట్నాల ఈశ్వరి, పాలెపు మణిగీతిక, చోడిపల్లి స్వర్ణలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను అందజేశారు. వీరితోపాటు మరో ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను కూడా అందజేశారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలను అధికారులంతా అభినందించారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపీఆర్వో మానే కష్ణమోహన్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డేగల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న జెసి ఇలాక్కియ

ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్యలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2023 గ్రాండ్ ఫినాలే విజయవంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రతిష్టాకరమైన 47 నోడల్ కేంద్రాల్లో ఒకటిగా ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో 27 టీములు పాల్గొని వివిధ అంశాలపై నూతన ఆలోచనలతో రూపొందించిన ఆవిష్కరణలు విజ్ఞానదాయకంగా ఉన్నాయని శ్రీనివాస రెడ్డి తెలిపారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, ఎఐసిటిఇ నిర్వహించిన ఈ దేశవ్యాప్త ఈవెంట్, వినూత్న సాంకేతిక పరిష్కారాల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా ఉన్న వినూత్నమైన ఆలోచనలు కలిగిన యువ ఇంజనీర్లు విజ్ఞానదాయక ఆలోచనలకు, ఆవిష్కరణలకు వేదికగా ఈ ఫినాలే నిలిచిందన్నారు. 27 జట్లు ఒక్కొక్కటీ 5 సమస్య ప్రకటనలను పరిష్కరిస్తూ అందించిన నూతన ఆలోచనలు ఎంతో ఆకట్టుకున్నాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి భారీ నగదు బహుమతులు అందించారు. డీన్‌లు డాక్టర్ ఎస్.రమాశ్రీ, జెడి.వెంకటేష్, కో ఆర్డినేటర్ ఎ.లక్ష్మణరావు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న ముఖ్య అతిథులు

యువగళం నవశకం విజయవంతం

ప్రజాశక్తి-కాకినాడ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహించిన నవశకం బహిరంగ సభ విజయవంతం అయియందని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వనమాడి కొండబాబు తెలిపారు. గురువారం కొండబాబు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లడారు. నవశకం బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయిందని చెప్పారు. రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో తెలుగుదేశం జనసేన పార్టీలో కార్యాచరణతో ముందుకు ముందుకు వెళతామన్నారు. జగన్ ప్రభుత్వం ఆర్‌టిసి బస్సులు, ప్రైవేట్ బస్సులు అందకుండా ఎన్ని ఆటంకాలు, అవరోధాలు సృష్టించినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలి వచ్చారని, ఇది టిడిపి జనసేన విజయానికి శుభసంకేతమన్నారు. జగన్ ప్రభుత్వ పతనానికి నాంది మొదలైందని తెలిపారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదులు సాయిబాబా, పలివెల రవి, అంబటి చిన్న, బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న ఎంపిడిఒ అశోక్ కుమార్

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

చంద్రమాంపల్లి పంచాయితీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచ్ కురుమెళ్ల లోవరాజు అధ్యక్షతన వికసిత భారత్ కేంద్ర పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిడిఒ బి.అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న విద్య, వైద్యం, ఆరోగ్య, మంచినీటి, గ్యాస్, వ్యవసాయ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కె.సంజయ్ కుమార్, గోపు మురళి, విత్తనాల వెంకటరమణ, చెరుకూరి రమేష్, కరెడ్ల దేవి, జెడ్‌పి స్కూల్ హెచ్ఎం శ్రీవల్లి, పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు, విఆర్ఒ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'




సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చంటి బాబు

టికెట్ ఎవరికిచ్చినా సహకరిస్తా

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

సిట్టింగ్ ఎంఎల్ఎలను సిఎం వైఎస్.జగన్ మారుస్తున్న నేపథ్యంలో జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గురువారం సిఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో జగ్గంపేట సీటు మార్పు చేస్తామని సిఎం జగన్ చెప్పిన మాట వాస్తవమేనన్నారు. సీటు మార్పుల్లో వచ్చిన వ్యక్తి తన క్యాడర్‌కు గౌరవం ఇస్తే తాము సహకరిస్తామని, లేకుంటే క్యాడర్ నిర్ణయం మేరకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

అంగన్‌వాడీల మానవ హారం

అంగన్‌వాడీల సమ్మె గురువారం 10 రోజుకు చేరుకుంది. మానవహారాలు నిర్వహించిన నిరసన తెలిపారు. వారికి పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ ఇంద్రపాలెం లాకుల సమీపంలో అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ, సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడారు. 108 ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా అధ్యక్షుడు రమణ, యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు నగేష్, 93 బిసి కులాల ఐక్యవేదిక నాయకులు ఎం.భాస్కర గణేష్, రిటైర్డ్ ఐసిడిఎస్ ఉద్యోగి మంథ రావు, యుటిఎఫ్ పెన్షనర్స్ వింగ్ జోగా అప్పారావు, యుటిఎఫ్ నాయకులు వై.నాగేశ్వరరావు, బొజ్జా అశోక్ మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జి.రమణమ్మ, కాకినాడ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు నీరజ, జ్యోతి, రమ, నాగమణి, జోగమ్మ, సత్యవేణి, సుగుణ, విజయ, రామలక్ష్మి, అప్పలకొండ, వసంత పాల్గొన్నారు.

పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీలు చెవిలో పువ్వులతో తాళాలు వాయిస్తూ నిరసన తెలిపారు. నాయకులు దాడి బేబీ, అమల, ఎస్తేరు రాణి, నాగమణి, వరలక్ష్మి, ఫాతిమా, కుమారి, స్నేహ, వనకుమారి, వసంతం, లోవకుమారి, లలిత, స్నేహలత, టిఎల్.పద్మావతి, సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం బాలాజీ సెంటర్లో మానవహారం నిర్వహించారు. తమశీల్దారు కార్యాలయం వద్ద దీక్షా శిబిరం నుంచి ర్యాలీగా బాలాజీ చౌక్‌కు చేరుకుని మానవహారం ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు చెక్కల రాజ్‌కుమార్, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ కార్యదర్శి కొసిరెడ్డి గణేష్, ఆప్ నేత ఎండి అధికార్, యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. కాకరపల్లి సునీత, ఎన్.అమలావతి, పి.గంగాభవాని, కె.బంగారుపాప, పి.నూకరత్నం, బి.కృపావతి, జె.రాణి, సిహెచ్.వెంకటలక్ష్మి ఉన్నారు.

కరప మానవహారంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో సిఐటియు నాయకులు మాట్లాడారు. పి.వీరవేణి, ఎస్.వరలక్ష్మి, ఎస్ఎస్.కుమారి, దైవ కుమారి, ఆశారత్నం, కల్పలత, సత్యమాధవి. ఎం.భవాని, నారాయణమ్మ, జ్యోతి, కల్పలత, పి.లక్ష్మి, ఎ.దేవి, బి.మనోజ, లక్ష్మి, సాయిదుర్గ, బి.భవాని పాల్గొన్నారు.

జగ్గంపేట రూరల్ జగ్గంపేట సెంటర్‌లో మానవహారం చేపట్టి, ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నం, సుజాత మాట్లాడారు.

కోటనందూరు తుని పట్టణం గొల్ల అప్పారావు సెంటర్లో, మానవహారం నిర్వహించారు. ధనలక్ష్మి, సుబ్బలక్ష్మి, కుమారి, షకీలా భాను, దుర్గా భవాని, ఉమామహేశ్వరి, శ్రీదేవి, ఆర్‌డి.కుమారి, శ్రీదివ్య, సుజాత, రమాదేవి పాల్గొన్నారు.

తాళ్లరేవు తహశీల్దారు కార్యాలయం నుంచి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సమ్మె శిబిరాన్ని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.ఈశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు, కెవిపిఎస్ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. యుటిఎఫ్ నాయకులు త్రిమూర్తులు, తాతారావు రూ.2000 సాయం అందించారు. ఈ ఆందోళనలో ఆదిలక్ష్మి, వి.పద్మజ, ధరణి, అరుణ, శ్రీదేవి, జి.పార్వతి తెలిపారు.

పిఠాపురం తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు వినూత్న రీతిలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. తులసి, బేబీ రాణి, సత్యవతి, అన్నపూర్ణ, హేమలత, ప్రజావాణి, నళిని, బేబీ, విజయశాంతి, వెంకటలక్ష్మి, సూర్యకాంతం, సిఐటియు నాయకులు కరణం విశ్వనాథం పాల్గొన్నారు.


కరపలో అంగన్‌వాడీల మానవహారం


పిఠాపురంలో చెవిలో పువ్వులతో అంగన్‌వాడీల నిరసన

అంగన్‌వాడీల సమ్మెకు ప్రజా మద్దతు

కాకినాడ రూరల్ పది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు ప్రజా మద్దతు కూడగట్టాలని ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ నిర్ణయించింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వీధిలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యాన రౌండ్ టేబుల్ సమావేశాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమలశెట్టి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పది రోజులుగా లక్ష మందికి పైగా అంగన్‌వాడీలు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని, ఈ సమ్మె అంగన్‌వాడీల కోసం మాత్రమే కాదని, పిల్లలు, గర్భిణులకు సంబంధించిన డిమాండ్స్ కూడా ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి తక్షణం వారి డిమాండ్స్‌ను ఆమోదించి సమ్మెను విరమింపచేయాలని కోరారు. లేదంటే లబ్ధిదారులను కూడగట్టి ప్రత్యక్ష పోరాటంలోకి దిగుతామని హెచ్చరించారు. సామాజిక కార్యకర్త పెద్దింశెట్టి రామకష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో టిఎన్‌టియుసి నాయకులు జి.సాయిబాబా, బాబ్జి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు వి.చంద్రరావు, ఎల్ఐసి ఏజెంట్స్ నాయకుడు అంబటి రామకృష్ణ, పిఎన్ఎం నాయకుడు జెఎస్‌కె.శ్రీనివాసరావు, సిఐటియు రూరల్ కన్వీనర్ టి.రాజా, ఎంవి.రమణ, ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ నాయకలు టి.సుబ్బారావు, చేతి వృత్తుల సంఘాల కన్వీనర్ సిహెచ్.అజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు పావని, అంగన్‌వాడీ నాయకులు చామంతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మంచి సమాజ నిర్మాణానికి ఓటే కీలకం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయడం ద్వారా మంచి సమాజం నిర్మితమవుతుందని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. గురువారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఓటు హక్కు వినియోగంపై రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రారంభంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు వినియోగం ప్రధానమన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవ్వాలన్నారు. ఈ ర్యాలీ మున్సిపల్ సెంటర్, మార్కెట్, పాత బస్టాండ్, దర్గా సెంటర్, కొత్తపేట గుర్రాల సెంటర్, వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్, మెయిన్ రోడ్, ఆంజనేయస్వామి గుడి సెంటర్ మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, ఎస్ఐ వి.సురేష్, ఏసుబాబు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు కాంతారావు, ఆర్ఐ సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది

ఘనంగా టెక్నో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక జెఎన్‌టియుకె అలూమ్ని ఆడిటోరియంలో టిజిఎ టెక్నో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టిజిఎ ప్రెసిడెంట్ వార వినోద్, సెక్రటరీ సందీప్, వైస్ ప్రెసిడెంట్ సుభాష్ ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెఎన్‌టియుకె విసి డాక్టర్ ప్రసాద్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సివైఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తి రాజు క్రిస్మస్ సందేశం అందించారు. జెఎన్‌టియుకె డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ వంశీకృష్ణ రాజా, డాక్టర్ రాజ్ కుమార్, పాస్టర్ కాటన్, వార మేరీ జ్యోతి సత్యనారాయణ, సిస్టర్ ఉషారాణి, సిస్టర్ గ్లోరీ, మహిమ ప్రభాకర్, జి.స్టూడియోస్ ప్రవీణ్, సిస్టర్ కరుణ, ప్రియ, ప్రవీణ్, చినబాబు, విజయ్ , నాని, మనోహర్ సుమారు 20 కళాశాలల నుంచి వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న విసి ప్రసాద రాజు


నేరాలు ఘోరాలు

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

తరచూ అదనపు కట్నం తేవాలంటూ వేధిస్తున్న భర్త అత్తమామలపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన వట్రపాటి కిరణ్ రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన శిరీష ప్రేమించుకున్నారు పెద్దల సమక్షంలో ఫిబ్రవరిలో వివాహం చేసుకున్నారు. వీరి కాపురం కొన్ని నెలలు సజావుగా సాగింది ఇటీవల కాలంలో పుట్టింటి నుంచి అదనపు కట్నం తేవాలంటూ భర్త, అత్త చిన్న అత్త, చిన్న మావయ్యలు వేధిస్తున్నారంటూ గురువారం పోలీసులు ఫిర్యాదు చేసింది ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివి.కిరణ్ కుమార్ తెలిపారు

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

పామాయిల్ తోటలో గెలలు కోస్తుండగా విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన గురుఆవరం గండేపల్లిలో చోటు చేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడుకు చెందిన పంజాపు తలుపులయ్య తన భార్య, కుమారుడు చక్రవర్తి (15)తో కలిసి కొప్పుల వీరన్న రెడ్డి పామాయిల్ తోటలో కూలి పని నిమిత్తం వచ్చారు. తోటలో పామాయిల్ గెలలు కోసే పొడవాటి ఇనుప కత్తి అక్కడే ఉన్న 11 కెవి విద్యుత్ వైరుకు తగలడంతో చక్రవర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన రిపోర్టుపై ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

వేట్లపాలెం పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. కొమ్ము సత్యనారాయణ అతని బడ్డీ కొట్టులో అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. దుకాణం నుంచి 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు సిఐ సురేష్ తెలిపారు. సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు.

అప్పల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-గండేపల్లి

కె.సూరంపాలెంకు చెందిన బొట్ల నాగేశ్వరరావు (41) అనారోగ్యంతో బాధ పడుతూ కుటుంబ పోషణ కష్టమై అప్పుల బాధలు తట్టుకోలేక గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కె.సూరంపాలెంలోని పామాయిల్ తోటలో పురుగు మందు తాగడంతో సమాచారం తెలుసుకున్న స్థానికులు కుటుంబ సభ్యులు కాకినాడ జిజిహెచ్‌లో జాయిన్ చేశారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్టు గండేపల్లి ఎఎస్ఐ పి.సీతారామరాజు తెలిపారు

చెరువులో గుర్తుతెలీని మృతదేహం

ప్రజాశక్తి-గండేపల్లి

జెడ్.రాగంపేట బావి చిట్టి చెరువులో గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

క్విజ్ పోటీలకు సంపర విద్యార్థులు

ప్రజాశక్తి-పెదపూడి

రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు సంపర జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఆర్.త్రిమూర్తులు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో దుళ్ల చిన్నారి, సాయిరాం, తులసి, తేజస్వి ఎంపికైనట్టు జిల్లా కోఆర్డినేటర్ రామకష్ణ తెలిపారు. వైసిపి రాష్ట్ర నేత అద్దంకి ముక్తేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ సలాది విమల శ్రీనివాస్, సర్పంచ్ అద్దంకి మాచరమ్మ జగ్గారావు, ఎలుగుబంటి శ్రీరామచంద్రమూర్తి విద్యార్థులను అభినందించారు.



కాకినాడ సమ్మెలో పాల్గొన్న జెఎసి సభ్యులు

హక్కుల కోసం పోరాటానికి సిద్ధం

ప్రజాశక్తి-గండేపల్లి

తమ హక్కుల కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నామని మండల సమగ్ర శిక్ష అభియాన్ జెఎసి నాయకుడు జయబాబు అన్నారు. సమ్మెకు వెళుతున్నట్టు మండల విద్యాశాఖ అధికారికి సమ్మె నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. కాకినాడలో జరిగే సమ్మెకు జయబాబు, అపర్ణ, సునీల్, తాతబాబు, లక్ష్మణరావు, సుభాషిణి, సత్యనారాయణ, లోవా, ప్రకాష్ తరలి వెళ్లారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 23 శాతం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వతపూర్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక బాలికోన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణంతో సమీప ప్రాంతాల్లో విద్యుత్‌లో వోల్టేజ్ నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, కోరాడ ప్రసాద్, తొండారపు రాంబాబు, కడిమిశెట్టి వాసు, సూర్యనారాయణ ఉన్నారు.

ఘనంగా సిఎం జగన్ పుట్టిన రోజు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పలుచోట్ల గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ సాలిపేటలోని మున్సిపల్ కార్పొరేషన్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను అందించే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న పాల్గొన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్‌ల విలువ బైజూస్ కంటెంట్‌తో కలిపి రూ.32 వేలని ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ఆర్‌జెడి జి.నాగమణి, డిప్యూటీ డిఇఒ డానియల్ రాజు, డి.సుభద్ర, హాకీ కోచ్ రవిరాజు పాల్గొన్నారు. **రౌతులపూడి** మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జి.రమణమ్మ, వైసిపి మండల అధ్యక్షుడు శ్రీను, వైస్ ఎపిపిలు తిరుమల రాయలు, మంగలక్ష్మి భాస్కర్ బాబు, డిసిసిబి డైరెక్టర్ పులి మధు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులను ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి పంపిణీ చేశారు. విద్యార్థులకు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మంగలక్ష్మీ భాస్కర బాబు తిరుమల రాయలు, సర్పంచ్ అర్జమ్మ, ఎంఇఒ-2 గాడి కొండబాబు, హెచ్ఎం కోళ్ల రాంబాబు పాల్గొన్నారు. **పెద్దాపురం** రామారావుపేటలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, ఆవాల లక్ష్మీనారాయణ, కంటే వీరరాఘవరావు, ఆగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, ఎఎంసి చైర్మన్ వల్లూరు జ్యోతి, వైస్ చైర్మన్ బండారు వీరబాబు పాల్గొన్నారు. **కరప** ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అరట్లకట్టలో ముత్యాల సుబ్బన్న పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి శ్రీలక్ష్మీ సత్తిబాబు, సర్పంచ్ సత్యవేణి గోపి, చింత ఈశ్వరరావు పాల్గొన్నారు. **తాళ్లరేవు** ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివ నారాయణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి సాగర్, రాయుడు గంగాధర్, ఇంజరం సర్పంచ్ శివరాం ప్రసాద్, పోతుల రత్నకుమారి, బీమా బాయి, కూరాటి శ్రీకృష్ణ, మట్టపర్తి లోవరాజు, డి.సువర్ణ లత, కడలి శ్రీనివాస్, కాల వెంకటరమణ, కొప్పిశెట్టి వెంకట్, కాల సూరిబాబు పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టెలు, పళ్లు పంపిణీ చేశారు. మాజీ జెడ్‌పి చైర్మన్ దున్నా జనార్ధనరావు, కాదా గోవింద్ కుమార్, కొపనాతి లలిత నాగరాజు, దున్నా సత్య శ్రీకాంత్, సర్పంచ్‌లు అరుణ సుహాసినీ దేవి రెడ్డిబాబు, పెయ్యిల మంగేష్ శ్రీనివాస్, వెంటపల్లి నూకరాజు, కామాడి మాతరాజు, పాల్గొన్నారు. **జగ్గంపేటలో** ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సేవాదళ్ స్టేట్ ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, గొల్లపల్లి శ్రీను పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద విద్యార్థులకు ఎంఎల్ఎ చంటిబాబు ట్యాబ్ పంపిణీ చేశారు. **పిఠాపురం** ఎంఎల్ఎ పెండెం దొరబాబు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. పోటీ పరీక్షల అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంచారు.



కాకినాడలో ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న జెసి, ఎంఎల్ఎ



జగ్గంపేటలో కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

ఘనంగా పిఎంపిల దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిఎంపిల 61వ ఆవిర్భావ దినోత్సవం కాకినాడ ఎస్.కన్వెన్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు కెవిఎస్.ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు మాట్లాడారు. పిఎంపిలు గ్రామాల్లో ఎనలేని సేవలందిస్తున్నారని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తమ పరిధిలో ప్రథమ చికిత్స మాత్రమే అందిస్తూ నూతన వైద్య విధానాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం నిర్వహించిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో కాకినాడకు చెందిన మెడ్వె సంజీవి హాస్పిటల్ డాక్టర్ నెక్కంటి సూర్య ప్రసాద్, డాక్టర్ పర్వత సందీప్, డాక్టర్ నెక్కంటి కిన్నెర వీణ, డాక్టర్ కృష్ణ పృథ్వీ, డాక్టర్ కె.హిమబిందు, డాక్టర్ ఎ.రవి, ఆసుపత్రి సిఇఒ వెంకట ఫణిధర్ ప్రసంగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ల రాంబాబు, రాష్ట్ర గౌరవ సలహాదారు కోన చిన్నారావు, ఎండి.తానీషా, బళ్ల శ్రీనివాసరావు, కోన సత్యనారాయణ, పి.దేవానందం, సూరంపూడి వీరభద్రరావు, వైఎస్ శ్రీనివాస్, పి.చిన్ని, మట్టా వీరబాబు పాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలను నమ్మే స్థితిలో లేరు

ప్రజాశక్తి-కోటనందూరు

సిఎం వైఎస్.జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని టిడిపి తుని నియోజకవర్గ ఇన్‌ఛార్జి యనమల దివ్య అన్నారు. పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు, జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమంలో గురువారం ఆమె ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను, భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను పత్రాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. నిత్యావసర వస్తువులు, ఆర్‌టిసి ఛార్జీలు పెంచడంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారిందని విమర్శించారు. యనమల కృష్ణుడు మాట్లాడుతూ జనసేన, టిడిపి పొత్తుతో రామన్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి వెంకటేష్, ఇనిగంటి సత్యనారాయణ యనమల శివరామకృష్ణ, పోల్నాటి శేషగిరరావు, జనసేన సమన్వయకర్త చోడిశెట్టి గణేష్, మళ్ల గణేష్, కుక్కడపు బాలాజీ, రామచంద్ర రాజు, దంతులూరి శ్రీనివాసరాజు దిబ్బ శ్రీను, చింతంనీడి అబ్బాయి, గింజాల జాను పాల్గొన్నారు.



మ్యానిఫెస్టో పంపిణీ చేస్తున్న యనమల దివ్య

వైసిపి మహిళా ఉపాధ్యక్షులుగా మల్లీశ్వరి

ప్రజాశక్తి- తాళ్లరేవు

వైసిపి అంబేద్కర్ కోనసీమ జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా రేవు మల్లీశ్వరి నియమితులయ్యారు. నీలపల్లిలోని తన స్వగృహంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. గతంలో నీలపల్లి పంచాయతీ సర్పంచ్‌గా ఐదేళ్లు సేవలందించి, ప్రస్తుతం మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొనసాగుతున్న తనను జిల్లా స్థాయిలో ఉపాధ్యక్షురాలుగా నియమించడం పట్ల ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, సిఎం వైఎస్.జగన్‌కు, జిల్లా అధ్యక్షులు బాల మునికుమారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంపునకు కృషి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

విద్యార్థులకు చిన్నతనం నుంచీ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. మండలంలోని లింగంపర్తిలో గురువారం విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి నీరుకొండ రామకుమారి, వైస్ ఎంపిపి చిక్కాల రాజేశ్వరి, పిఎసిఎస్ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు, సర్పంచ్ వై.రాజా చౌదరి, వైసిపి మండల కన్వీనర్ అడపా పార్థసారథి, ఎంఇఒ బి.అబ్బాయి, కె.వరలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి-పెద్దాపురం

వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పెద్దాపురం వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో కట్టమూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు గురువారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. హెచ్ఎం ఎం.సత్యవేణి అధ్యక్షతన జరిగిన సభలో వినియోగదారుల సంఘం డివిజన్ అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి విద్యార్థులకు వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వినియోగదారుల క్లబ్ నోడల్ ఆఫీసర్ కె.దుర్గసత్య, సురేష్ కుమార్, గణేశ్వరరావు, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందిస్తున్న సిబ్బంది

జెవివి ఆధ్వర్యాన చెకుముకి పరీక్షలు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన గురువారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు రెండో స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ పి.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.తిరుపాణ్యం చెకుముకి పరీక్ష బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. జెవివి అధ్యక్షుడు డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. బివివి సత్యనారాయణ, ఒరుగంటి సత్యనారాయణ, స్వరూప్, యుఎస్ రెడ్డి, కామాడి ఈశ్వరరావు, పద్మావతి పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** భాష్యం విద్యార్థులు సీనియర్స విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. జూనియర్స్ విభాగంలో వర్షిక్ అభిరామ్, జెస్సికా మరియు సీనియర్స్ విభాగంలో సతీష్ బాబు, లలిత నాగలక్ష్మి, తేజశ్రీ ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజులు అభినందించారు. **పిఠాపురం** పట్టణంలోని స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో చెకుముకి కన్వీనర్ నేమిశెట్టి గంగబాబు ఆధ్వర్యాన పోటీలు నిర్వహించారు. సోషల్ వెల్ఫేర్ రిటైర్డ్ డిడి కె.అప్పారావు, ఎన్.శ్రీనివాస్, ఎన్.సూర్యనారాయణ, వి.సత్యనారాయణ రెడ్డి, సతీష్, గంగా పావని పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన పోటీల్లో పలువురు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇంగ్లీషు మీడియం పాఠశాలల విభాగంలో జూనియర్, సీనియర్ విభాగంలో సామర్లకోట ప్రతిభ పాఠశాల విద్యార్థులు ప్రథమస్థాయిలో విజేతలుగా నిలిచారు. విజేతలకు ఎంఇఒలు వై.శివరామ కృష్ణయ్య, పి.పుల్లయ్య బహుమతులు, ప్రశంసాపత్రాలు, మొమెంటోలు అందచేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను, వారికి తర్ఫీదునిచ్చిన సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండెంట్ ఎస్‌వివిజి.ప్రకాష్, డైరెక్టర్ సుధారాణి ప్రకాష్, ప్రిన్సిపల్ టి.సునీత, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీగౌరీదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.



పిఠాపురంలో..



కాకినాడలో..



సామర్లకోటలో..

ఆకట్టుకున్న గణిత వారోత్సవాలు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

శ్రీనివాస్ రామానుజన్ 137వ జయంతి సందర్భంగా స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన గణిత వారోత్సవాలు ఆకట్టుకున్నాయి. దీనిలో భాగంగా గురువారం విద్యార్థులకు గణిత పోటీలు నిర్వహించారు. గణిత ట్రెజర్ హంట్ పేరుతో వినూత్న పోటీలు నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో, ఫైనల్ విజేతలు ముగ్గురికి నగదు బహుమతి, మెమెంటోలను ఎంఇఒలు వై.శివ రామకృష్ణయ్య, పి.పుల్లయ్య అందజేశారు. గణిత టీచర్లు కె.అరుణ, డివిఆర్ఎన్.వల్లి, ఎ.శ్రీవల్లి ఆధ్వర్యంలో వివిధ గణిత ప్రాజెక్టులు తయారు చేశారు. గణిత అవధాని మాట్లాడుతూ సంఖ్యల ప్రత్యేకత వివరించారు. రామానుజన్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమంలో మరిన్ని గణిత ప్రక్రియ పోటీల్లో విజేతలకు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు.

నూకాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

కాండ్రకోటలోని నూకాలమ్మ అమ్మవారి ఆలయ హుండీలను గురువారం లెక్కించగా రూ.4,98,995 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి చల్లా ఉదయ బాబు సమక్షంలో 220 రోజులకు సంబంధించిన ఆలయ హుండీలను తెరిచి లెక్కింపు జరిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గవరసాన వీరాస్వామి, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ధర్మకర్తలు లక్కాకుల కృష్ణ, బొజ్జా రెడ్డయ్య, భావిశెట్టి గంగరాజు, గంటా రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి, తదితరులు

ఘనంగా కనకాల తాతయ్య జయంతి

ప్రజాశక్తి - యానాం

మాజీ ఎంఎల్ఎ కనకాల తాతయ్య జయంతిని స్థానిక సమాచార శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఫెర్రీ రోడ్డులోని ఆయన విగ్రహానికి యానాం పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కలకాల రామదాసు, చింతా వెంకట్లు, కెఎల్‌వి ప్రసాద్, కనకాల తాతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న గంగయ్య

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - యానాం

యానాం ఓల్డేజ్ హోమ్ ఆధ్వర్యంలో యానాం ప్రభుత్వ పాఠశాలలు, శారద విద్యానికేతన్ ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 310 మంది విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్థానిక సర్వ శిక్ష అభియాన్ కాన్ఫరెన్స్ హాల్లో రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు యానాం ఓల్డేజ్ హోమ్ కో ఆర్డినేటర్ పెసలు గంగయ్య గురువారం స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆకాంక్షించినట్టు తెలిపారు. 15 ఏళ్లగా ఈ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దంగేటి త్రిమూర్తులు, కెఎన్.లక్ష్మి, నళిని, కె.రవిశంకర్, భవానీ ప్రసాద్, పి.రామ్ గోపాల్ పాల్గొన్నారు.



క్షేత్ర సందర్శనలో విద్యార్థులు, శాస్త్రవేత్తలు

ఏరువాక కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి - పెద్దాపురం

రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల, బాపట్ల వ్యవసాయ కళాశాలల విద్యార్థులు గురువారం పెద్దాపురంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రం, ఏరువాక కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ పి.మునిరత్నం మొక్కజొన్నలో సంకరీకరణ ద్వారా ఉత్పత్తి చేసిన హైబ్రీడ్ విత్తనాల ప్రయోజనాలను వివరించారు. ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ సిహెచ్‌వి.నరసింహారావు ప్రస్తుత దాళ్వా సాగులో కాండం తొలుచు పురుగు వల్ల జరిగే పంట నష్టాలు, ఈ పురుగు నుండి పంటను రక్షించుకునే సస్యరక్షణ పద్ధతులను వివరించారు, శాస్త్రవేత్త డాక్టర్ ఎం.నందకిషోర్ ఏరువాక కేంద్రం విధులు,లక్ష్యాలు, సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె.అచ్యుత రాజు, డాక్టర్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు.